గ్రామాల్లో ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

సారపాక: ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ ముత్యాలమ్మ, మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, బూర్గంపహాడ్: మాట్లాడుతున్న జడ్పీటీసీ శ్రీలత, నాయకులు

సారపాక, అక్టోబర్ 16: ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం మండలంలోని ఇరవెండి పంచాయతీ గిరిజన గ్రామాలైన చింతకుంట, గోపాలపురం, సారపాక పంచాయతీలోని పలు కాలనీలు, శ్రీరాంపురం కాలనీల్లో ఏఎంసీ చైర్‌పర్సన్ పొడియం ముత్యాలమ్మ, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ ముత్యాలమ్మ, నరేందర్, తాటి రాములు, నరేందర్, బీఆర్ఎస్ నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, మాజీ ఎంపీటీసీ భిక్షం, కాకాని రాంబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగా గెలుపు తథ్యమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలందరికీ ఉపయోగపడేలా ఉందని, అందులో పథకాలు నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రేగాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

బూర్గంపహాడ్ మండలంలో..

బూర్గంపహాడ్, అక్టోబర్ 16: ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపు కోరుతూ సోమవారం మండలంలోని సోంపల్లిలో బీసీ, ఎస్సీ కాలనీల్లో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రతి ఇంటికెళ్లి ప్రజలకు వివరించి రాష్ట్రంలో కేసీఆర్‌ను, నియోజకవర్గంలో రేగాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బోరం శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ తోకల అనిత, నాయకులు ధనుగురి నాగేశ్వరరావు, ఇరుగు చంటి, జాజి వెంకటరమణయ్య, అరవిందస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, సోడె భద్రయ్య, తోకల సురేశ్, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీగాయత్రీదేవి అవతారంలో అమ్మవారు

గాయత్రీదేవి అవతారంలో కనకదుర్గ అమ్మవారు

సారపాక, అక్టోబర్ 16: సారపాకతో పాటు మండలంలోని ఇరవెండి, మోతే పట్టీ నగర్, కోయగూడెం, తాళ్లగొమ్మూరు గ్రామాల్లో శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు రెండోవ రోజు సోమవారం కొనసాగాయి. సారపాకలోని గాంధీనగర్ వద్ద కనకదుర్గమ్మ అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించడంతో భక్తులు అమ్మవారిని దర్శించి పూజ లు చేశారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. సాకేతపురి వర్త కసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో శ్రీకనకదుర్గమ్మ అమ్మవారికి వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేయగా మహిళా భక్తులు హారతులిచ్చారు. కార్యక్రమంలో సాకేతపురి వర్తకసంఘం నిర్వాహకులు ఎంవీ సుబ్రమణ్యం, గాంధీనగర్ ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో వైద్య శిబిరం

మందులు అందజేస్తున్న మహంతి

సారపాక, అక్టోబర్ 16: సారపాక గాంధీనగర్‌లో ఐటీసీ పీఎస్‌పీడీ రోటరీక్లబ్ ఆఫ్ ఇన్‌భద్ర ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. 304 మందికి ఐటీసీ వైద్యులు విజయ్‌కుమార్, నిఖిల్, అమృత వైద్యపరీక్షలు నిర్వహించగా ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి, హెచ్ఆర్ హెడ్ శ్యామ్‌కిరణ్ ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జయంత్‌కుమార్ దాస్, కేవీఎస్ గోవిందరావు, అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, కునిశెట్టి రాంబాబు, సమంత ప్రపుల్, శివరామ్ కృష్ణన్, నాగమల్లేశ్వరరావు, పాకాల దుర్గాప్రసాద్, మర్ధన, బీ కిశోర్, ఖాదర్, సాయిరాం, బసప్ప రమేశ్, సత్యనారాయణ, ప్రసాద్, సుధాకర్‌రెడ్డి ఎడమకంటి, శ్రీకాంత్‌రెడ్డి, ఏసోబు, కేవీ రావు, జలగం చంద్రశేఖర్, సురేశ్, రంజిత్, రోటరాక్ట్ ప్రెసిడెంట్ నీలి మురళి, కార్యదర్శి గాయత్రి, చైతన్య, వెన్సస్, కృష్ణ, రోటరాక్ట్ సభ్యులు పాల్గొన్నారు.

బీఎన్ఆర్‌కు ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు

సారపాక, అక్టోబర్ 16: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ ఎఫ్ ఫౌండేషన్ ద్వారా ఉత్తమ కరస్పాండెంట్‌గా సారపాక బ్రిలియంట్ విద్యా సంస్థల అధినేత బీఎన్ఆర్ (బీ నాగేశ్వరరావు)కు అవార్డు దక్కింది. ఈ అవార్డును ఖమ్మంలో ఐటీ కమిషనర్ జీవన్‌లాల్, నిట్ వరంగల్ ప్రొఫెసర్ ఎన్‌వీ ఉమామహేశ్, ఎస్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ అమరేశ్ చేతులమీదుగా ఆదివారం అందుకున్నారు. బీఎన్ఆర్‌కు ఈ అవార్డు దక్కడం పట్ల పలు పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

లాభాల వాటా చెల్లించాలి

మణుగూరు టౌన్, అక్టోబర్ 16: సింగరేణి లాభాల వాటాను వెంటనే చెల్లించాలని సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం విజ్ఞప్తి చేశారు. సోమవారం సింగరేణి ఏరియాలో ప్లే కార్డులతో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీ ప్రసాద్, లక్ష్మణ్‌రావు, రామ్మూర్తి, ఈశ్వరరావు, ప్రభాకరరావు, విల్సన్, రాజు, బుచ్చిరెడ్డి, భిక్షపతి, సుమన్, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

బహుమతులు అందచేస్తున్న భారతి

మణుగూరు టౌన్, అక్టోబర్ 16: మణుగూరులోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ప్రాంతంలో ఫయాజ్ మున్ని దంపతుల కుమారుడు కలాం సమి జ్ఞాపకార్థం సోమవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను మణుగూరు ఏఎస్సై నాగేశ్వరావు ప్రారంభించారు. గెలుపొందిన టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ టీంకు సమి తల్లిదండ్రులు, భారతి బహుమతులు అందజేశారు.

రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీటీసీ

మణుగూరు టౌన్, అక్టోబర్ 16: మణుగూరులోని కూనవరం రైల్వే గేటు నుంచి బాంబే కాలనీ వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డును ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరావు సోమవారం పరిశీలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా నాణ్యతతో కూడిన రోడ్డును వేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు.

బావపై బావమరిది దాడి

బూర్గంపహాడ్, అక్టోబర్ 16: బావపై బావమరిది గొడ్డలితో దాడిచేసిన ఘటన సోమవారం బూర్గంపహాడ్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... బూర్గంపహాడ్‌లోని ముదిరాజ్‌బజార్‌కు చెందిన మల్ల నరేశ్‌పై బావమరిది నీరుడు జంపన్న తన అక్కను వేధిస్తున్నాడని గొడ్డలితో దాడి చేయగా నరేశ్ చేతికి తీవ్ర గాయమైంది. స్థానికులు బూర్గపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. నరేశ్ తన అక్కను ఏడేళ్ల క్రితం వివాహం చేసుకుని బాగానే ఉంటున్నప్పటికీ మూడేళ్లుగా మరో ఇద్దరు మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకుని అక్కను వేధిస్తుండడంతో భరించలేక ఈ దాడికి పాల్పడినట్లు జంపన్న తెలిపినట్లు పేర్కొన్నారు. నరేశ్ ఆసుపత్రిలో చికిత్స పొంది పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దాడికి పాల్పడిన జంపన్నపై హత్యాయత్నం కేసునమోదు చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఆయుర్వేద వైద్యశిబిరం

వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యురాలు అరుణ

అశ్వాపురం, అక్టోబర్ 16: మండలంలోని జగ్గారం-1 అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు అరుణ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. రోగులను ఆమె వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జీవనశైలి, ఆయుర్వేద ఔషధాల విశిష్టత, వాతావరణ మార్పుల ద్వారా శారీరికంగా సంక్రమించే వ్యాధులు, గృహ వైద్యచిట్కాలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యసిబ్బంది రాధిక, ఆశ కార్యకర్తలు, సావిత్రి, జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కావ్యకు బీఆర్ఎస్ నాయకుల నివాళి

కరకగూడెం, అక్టోబర్ 16: మండలంలోని వట్టంవారిగుంపు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బొడ్డు వెంకన్న కుమార్తై బొడ్డు కావ్య(19) అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, నాయకులు కావ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో ఏఎంసీ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, నాయకులు ప్రవీణ్, నెహ్రూ,సాంబయ్య, రాము, గ్రామస్తులు ఉన్నారు.

బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

అశ్వారావుపేట రూరల్: ఆసుపాకలో బతుకమ్మలతో మహిళలు, సారపాక:బతుకమ్మలతో మహిళలు, అశ్వారావుపేట టౌన్: బతుకమ్మలతో వస్తున్న మహిళలు

అశ్వాపురం, అక్టోబర్ 16: బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు తోకల లత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం రాత్రి బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు సతీమణి సుధారాణి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాల్లో భాగంగా నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో మహిళలంతా పాల్గొనాలన్నారు. వేడుకల్లో జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, బూర్గంపహాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ, సర్పంచ్‌లు కోడి కృష్ణవేణి, బండ్ల సంధ్యారాణి, ఎంపీటీసీలు, కందుల దుర్గాభవానీ, తాటి పూజిత, మహిళా నాయకులు రాధారెడ్డి, మద్దెల అన్నపూర్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నాయకులు ప్రజాప్రతినిధులు, మహిళలు, మహిళా కళాకారులు పాల్గొన్నారు.

అశ్వాపురం: బతుకమ్మ సంబురాల్లో మహిళలతో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సతీమణి సుధారాణి

సారపాకలో..

సారపాక, అక్టోబర్ 16: సారపాక, బసప్పక్యాంప్, ప్రగతి విద్యానికేతన్ రెండోవ వీధి, ఇరవెండి, మోతే పట్టీనగర్, కోయగూడెం, తాళ్లగొమ్మూరు గ్రామాల్లో మహిళలు బతుకమ్మలను వివిధ ఆకృతుల్లో పేర్చి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బ్రిలియంట్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మకు ముద్దపప్పు, పాలు, బెల్లంతో తయారుచేసిన నైవేద్యం సమర్పించి ప్రసాదంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అందమైన బతుకమ్మలను తీర్చిదిద్ది అందరూ ఒకచోట చేరి ఆడిపాడారు.

అశ్వారావుపేట టౌన్..

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 16: పట్టణంలోని పలు దేవాలయాలు, ఉత్సవ పందిళ్ళ వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం బతుకమ్మలతో వచ్చిన మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. కోలాట నృత్యాలతో అలరించారు.

అశ్వారావుపేట రూరల్‌లో..

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 16: మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మలను తంగేడు,బంతి పూవ్వలతో పాటు పలు రకాల పూవ్వలతో తయారుచేసి ప్రత్యేక పూజలు చేసి ఆటపాటలతో మహిళలు సందడి చేశారు.